**సుదర్శన్ పట్నాయక్**

భారతత సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్‌కు ‘ది ఫ్రెడ్ డారింగ్టన్ శాండ్ మాస్టర్ అవార్డ్’ లభించింది. నైరుతి ఇంగ్లండ్‌లోని వేమౌత్‌లో ఇంటర్నేషనల్ శాండ్ ఆర్ట్ ఫెస్టివల్ ఏప్రిల్ 5న నిర్వహించారు. ‘ప్రపంచ శాంతి’ అనే థీమ్‌తో 10 అడుగుల ఎత్తులో వినాయకుడి సైకత శిల్పాన్ని రూపొందించారు. ఈ పురస్కారాన్ని అందుకున్న తొలి భారతీయ కళాకారుడిగా పట్నాయక్ రికార్డ్ సృష్టించారు. బ్రిటిష్ సైకత శిల్పి ఫ్రెడ్ డారింగ్టన్ పేరుమీద ఈ అవార్డును అందజేస్తున్నారు.



# వీడాలి అపోహలెన్నో..‘లా’తో లాభాలెన్నో

**సాధారణంగా న్యాయవాది అంటే మనకు గుర్తుకు వచ్చేది నల్లకోటు, కోర్టు మెట్లు, యువరానర్ అనే మాట. కానీ ‘లా’ అంటే కోర్టుకెళ్లి వాదించడమేనా? లేదా ఇది న్యాయవాది వృత్తిలో ఒక కోణం మాత్రమేనా? లా కెరీర్ పట్ల ఇలాంటి కొన్ని అపోహల గురించి తెలుసుకుందాం.**



### న్యాయశాస్త్రం: అపోహలు VS నిజాలు

**అపోహ 1:** న్యాయవాదుల పని కోర్టులో వాదించడమే.

**నిజం:** సినిమాల్లో చూసినట్టు కోర్ట్ కేసులు మాత్రమే లా కాదు. చాలామంది న్యాయవాదులు రీసెర్చ్, డ్రాఫ్టింగ్ డిస్కషన్స్ వంటి పనులు చేస్తారు. కొంతమంది ఎప్పటికీ కోర్టుకు వెళ్లరు. అయినా కూడా చాలా బిజీగా ఉంటారు.

**అపోహ 2:** న్యాయంలో విజయం సాధించాలంటే జ్ఞాపకశక్తి చాలా ముఖ్యం.

**నిజం:** ఏ సబ్జెక్టు చదివినా అది గుర్తుంచుకోవడం అవసరం. ఆర్గ్యుమెంట్ చేసేటప్పుడు, రూల్స్ వంటివి గుర్తు ఉండాలి. కాకపోతే లా అనేది చదవడం, గుర్తు పెట్టుకోవడమే కాదు అర్థం చేసుకోవడం, రీజనింగ్ స్కిల్స్, క్రిటికల్ థింకింగ్ చాలా ముఖ్యం.

**అపోహ 3: న్యాయవాదులు లా కెరీర్‌లో డబ్బు ఎక్కువగా సంపాదించవచ్చు.**

**నిజం:** రెమ్యునరేషన్ ప్రయత్నం, ప్రతిభ, సక్సెస్‌పై ఉంటుంది. లా కాలేజీల నుంచి కూడా కార్పొరేట్ సంస్థలు లాయర్లను జాబ్‌లోకి తీసుకుంటున్నాయి. కానీ కొన్ని సందర్భాల్లో ప్రారంభ దశలో కొంచెం కష్టంగా ఉండవచ్చు. సమయం పట్టవచ్చు. ముఖ్యంగా లిటిగేషన్‌లో.

**అపోహ 4: న్యాయం అంటే క్రిమినల్ కేసులు, ఎప్పుడు క్రిమినల్స్ చుట్టూ ఉండాలి.**

**నిజం:** న్యాయవాదులకు అనేక అవకాశాలు. న్యాయశాస్త్రం అనేక రంగాల్లో ఉంది. కార్పొరేట్, టెక్నాలజీ, ఫ్యామిలీ, పర్యావరణం, మాధ్యమం మొదలైనవి.

**అపోహ 5: న్యాయశాస్త్రం ఇంట్రెస్టింగ్‌గా ఉండదు. పెద్ద పెద్ద పుస్తకాలు చదవాలి.**

**నిజం:** రీడింగ్ స్కిల్స్ ప్రవేశ పరీక్షలో నెగ్గుకు రావడానికి అవసరం. అలాగే కేసులకు ప్రిసిడెంట్ కోసం రీసెర్చ్ చేసుకోవాలి. పుస్తకాలు, పాలసీలు చదవాలి. కాకపోతే ఇది బోర్ అనలేం.

- ఇది చాలా థింకింగ్ అవసరమైన, రియల్ వరల్డ్‌కు దగ్గరగా ఉండే రంగం. లాజిక్, మనుషులు వారి సమస్యలపై శ్రద్ధ ఉంటే ఇది ఎప్పటికీ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.

### అవకాశాలు

- లా కెరీర్ చేయాలనుకునే వారికి వివిధ రకాల అవకాశాలున్నాయి. లా కెరీర్‌ను ముఖ్యంగా కింది విభాగాలుగా విభజించుకోవచ్చు.

1) లిటిగేషన్ 2) కార్పొరేట్ లాయర్
3) జ్యూడీషియరీ 4) అకడమిక్
5) ఇతర అవకాశాలు

- లిటిగేషన్ అంటే మనుషుల మధ్య లేదా కొన్ని గ్రూప్‌ల మధ్య ఉన్న విభేదాలు, కోర్ట్ ముందు ఆ సమస్యకు పరిష్కారం చూపే ప్రయత్నం. ఆ సమస్యకు పరిష్కారం అనేది కోర్టులో లేదా కోర్టు బయట చర్చలతో కూడా దొరకవచ్చు. విభేదాలనేది ఒక చట్టబద్ధమైన హక్కుకు సంబంధించి ఉంటే దాన్ని కోర్టు ముందుకు తీసుకెళ్లవచ్చు. ఇటువంటి సమస్యలు సాధారణ మనుషుల మధ్య, పబ్లిక్ ఇంట్రెస్ట్ ప్రకారంగా లేదా పేటెంట్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఇలా దేనికైనా సంబంధించి ఉండవచ్చు.

### కార్పొరేట్ లాయర్

- వీరు ఎన్నో బిజినెస్ డీల్స్‌లో ప్రముఖ పాత్ర వహిస్తారు. ఒక కంపెనీ పెట్టాలనుకున్నా, ఇంకో కంపెనీని కొనాలనుకున్నా, రెండు కంపెనీలను కలపాలనుకున్నా వాటికి సంబంధించిన చర్చల నుంచి అగ్రిమెంట్లు పూర్తయ్యేవరకు వీరి పాత్ర కీలకం. భవిష్యత్తులో తన క్లయింట్‌కు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవడం వీరి బాధ్యత. కంపెనీలకు వారి చట్టబద్ధమైన హక్కుల గురించి తెలియజేయడం, వారు చేసే బిజినెస్ డీల్స్ చట్టపరంగా ఉండేలా చూసుకోవాల్సింది వీరే.

### జ్యూడీషియల్ లేదా ఇతర సర్వీసెస్

- దేశంలో ఉత్తమమైన లీగల్ బ్రెయిన్స్‌ను జ్యూడీషియరీలో ఉండాలని ఆశిస్తూ ప్రస్తుత ప్రభుత్వం, ఆలిండియా జ్యూడీషియల్ సర్వీస్‌ను, యూపీఎస్సీ వలె రూపుదిద్దడానికి ప్రయత్నిస్తుంది. ప్రస్తుతం జ్యూడీషియల్ సర్వీసెస్ పరీక్ష లేదా ప్రావిన్షియల్ సివిల్ సర్వీస్ జ్యూడీషియల్ పరీక్ష నిర్వహిస్తున్నారు. సర్వీస్ లెవల్‌ను బట్టి లా డిగ్రీ, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. మేజిస్ట్రేట్, జడ్జి వంటి పదవిని సాధించడానికి ఇది అవసరం.
- ప్రస్తుతం జూనియర్ జడ్జి పరీక్ష గ్రాడ్యుయేషన్ ఫైనల్ ఇయర్‌లో రాయవచ్చు. దీనికి లీగల్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ అవసరం లేదు.
- సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేర్ కావచ్చు.

### అకడమిక్

- లా పట్టా పొందిన తర్వాత విద్యా బోధన పట్ల మక్కువ ఉన్నవారు లీగల్ ఫ్యాకల్టీగా లా కాలేజీల్లో చేరవచ్చు. పీజీ, ఎల్‌ఎల్‌ఎం వంటి ఉన్నత విద్యకు ప్రిపేర్ కావచ్చు. లా తరువాత ఎంబీఏ కూడా చేయవచ్చు.

### ఇతర ఆప్షన్స్

- పత్రికా రంగం పట్ల ఆసక్తి ఉన్నవారు లీగల్ కరస్పాండెంట్ కోసం ప్రయత్నించవచ్చు. ఎన్‌జీవోలతో, లీగల్ ప్రాసెస్ ఔట్ సోర్సింగ్‌లో పని చేయవచ్చు.

### లా కెరీర్ సూటవుతుందని అనిపిస్తుందా? అని ఆలోచించడానికి మిమ్మల్ని మీరు ఇలా ప్రశ్నించుకోండి

1) లీగల్ టాపిక్స్ గురించి, సమాజంలో జరుగుతున్న విషయాల గురించి మాట్లాడడం ఇష్టమా?
2) లాజికల్ ప్రశ్నలు అంటే ఇష్టమా?
3) తప్పు అనిపించినప్పుడు స్పందిస్తారా?
4) చదివిన విషయాల గురించి క్షుణ్ణంగా ఆలోచించడం ఇష్టమా?
5) అభిప్రాయాన్ని చక్కగా చెప్పడం వస్తుందా?
6) డిబేట్ క్లబ్స్ వంటి వాటిలో పాల్గొనడం అంటే ఇష్టమా?
7) రూల్స్ ఫాలో అవడం ముఖ్యం, అలాగే ఆ రూల్స్ లాజికలా అని ఆలోచిస్తారా?
8) కష్టమైనా ఎక్కువ ఎఫర్ట్ పెట్టి పనులు చేయగలరా?
9) లీగల్ ప్రొఫెషనలో ఇన్‌కం గురించి మాత్రమే కాకుండా ఒక అర్థవంతమైన ప్రొఫెషన్ కావాలనుకుంటున్నారా?

- ఇందులో 5 కంటే ఎక్కువ ఎస్ అని అనిపిస్తే ఇది మీకు సూటవచ్చు. ఇంకా క్లారిటీ కోసం QR కోడ్ స్కాన్ చేసి సైకోమెట్రిక్ టెస్ట్ తీసుకోండి.

### లా చదవాలంటే ఇంటర్‌లో ఏం తీసుకోవాలి?

- 12వ తరగతి తరువాత లా చదవాలనే వారు రాసే ముఖ్యమైన పరీక్ష క్లాట్. ఈ పరీక్ష కోసం ఇంటర్ పూర్తి చేసి ఉండాలి. ఇంటర్ ఏ స్ట్రీమ్‌లో అయినా చదివి ఉండవచ్చు. కాకపోతే లాయర్లకు కూడా మ్యాథమెటికల్ స్కిల్స్ ఉండటం ఉపయోగపడుతుంది. ఉదాహరణకు ఫ్యామిలీ లా లో ఆస్తుల మేనేజ్‌మెంట్, చైల్డ్ సపోర్ట్ కోసం, ట్యాక్స్ లా లో ఫైనాన్సెస్, డిడక్షన్ కోసం, ఎన్విరాన్‌మెంట్ లేదా ఇంటెలెక్చువల్ లా లో స్టాటిస్టిక్స్ అర్థం చేసుకోవడం అవసరం. చాలామంది విద్యార్థులు లా తరువాత ఎంబీఏ చేయాలనుకుంటారు. అక్కడ మ్యాథమెటిక్స్ నాలెడ్జ్ ఉపయోగపడుతుంది. ఈ మధ్యకాలంలో బీబీఏ ఎల్‌ఎల్‌బీ, బీకాం ఎల్‌ఎల్‌బీ బాగా పాపులర్ అవుతున్నాయి. కాబట్టి మ్యాథమెటిక్స్, కామర్స్ సబ్జెక్టులు ఇంటర్‌లో తీసుకుంటే తరువాత కూడా ఎక్కువ ఉపయోగపడే అవకాశం ఉందని నిపుణుల అభిప్రాయం.

### లా ఎంట్రన్స్ ఎగ్జామ్స్

- పదో తరగతి పూర్తి చేసి 12వ తరగతి/ ఇంటర్ పరీక్షల తర్వాత కింది పరీక్షలు రాయడానికి అర్హత ఉంటుంది.

1) క్లాట్ 2) స్టేట్ ఎంట్రన్స్: లా సెట్ (ఆంధ్రప్రదేశ్/ తెలంగాణ), మహారాష్ట్ర సెట్
3) CUET 4) సింబయాసిస్ లా
5) నార్సిముంజి 6) భారతి విద్యాపీఠ్

### లా ఎంట్రన్స్ ఏం చదవాలి?

- లా ఎంట్రన్స్ పరీక్షలు రీడింగ్, రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్‌లను పరీక్షిస్తాయి. సాధారణంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్, కరెంట్ అఫైర్స్ అండ్ జనరల్ నాలెడ్జ్, లీగల్ రీజనింగ్, లాజికల్ రీజనింగ్, క్వాంటిటేటివ్ టెక్నిక్‌లో ప్రశ్నలు ఉంటాయి.
- రీడింగ్ స్కిల్స్ కోసం ఇంగ్లిష్ పుస్తకాలు, న్యూస్ మ్యాగజీన్స్ చదివి, రాసిన విధానంపై, ఉపయోగించే పదజాలంపై పట్టు సాధించాలి. భాష మీద పట్టు వస్తుంది. వినడం, చదవడం, మాట్లాడటం, రాయడం అన్నీ అవసరం. నేర్చుకున్న పదాలు, సెంటెన్స్ స్ట్రక్చర్‌ని అవకాశం ఉన్నప్పుడు ఉపయోగించండి. క్రిటికల్ థింకింగ్ అలవర్చుకోవాలి.
- జనరల్ అవేర్‌నెస్ కోసం పేపర్ చదవాలి. అలాగే ఇంటర్నేషనల్ ఇష్యూస్, కొత్త పాలసీల పట్ల అవగాహన అవసరం.

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 73866 60269
www.gyanville.in
IITJEE | CLAT | IIM IPM



## Scholarship

**Scholarship Name 1:**
The Cadence Scholarship Program 2025-26

**Description:**
The Cadence Scholarship Program 2025-26 provides financial assistance to Indian nationals pursuing undergraduate and professional courses in select regions (Delhi NCR, Bangalore, Pune, Ahmedabad, or Hyderabad).

**Eligibility:**
Must be an Indian national residing and studying in one of the eligible regions. For undergraduate courses, applicants should have passed Class 12 with a minimum overall score of 60% (current Class 12 students may apply based on previous records). Must come from a lower-income group. Preference will be given to STEM students, female students, and eligible specially-abled or transgender candidates.

**Prizes & Rewards:**
Financial support for covering key educational expenses.

**Last Date to Apply:**
31-05-2025

**Application mode:**
Online applications only

**Short Url:**
www.b4s.in/namasthe/TCSP5

**QR Code:**
https://d2w7l1p59qkl0r.cloudfront.net/static/images/scho-media/2025-261742806712.png